పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, ఫిబ్రవరి 22: ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పనుల్లో అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ.4కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాలువ నిర్మాణ పనులను గురువారం స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విచ్చేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి చేపట్టాలన్నారు. వరదతో అనేక మంది ప్రయాణికులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యలు ఎంతో కాలంగా ఉన్నాయని, ఎన్నో ఏండ్లుగా తీరని సమస్య శాశ్వతంగా నేటితో తీరనుండటంతో సంతోషంగా ఉందన్నారు. శేరిలింగంపల్లిలో అనేక రోడ్లు, లింకు రోడ్లు, ఫ్లై ఓవర్‌లు, అండర్ పాస్‌లు, నిర్మించి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చేయడం జరిగిందని చెప్పారు. అనంతరం కల్వర్టు నిర్మాణంపై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వీరేశం గౌడ్, మోహన్‌గౌడ్, హఫీజ్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్‌గౌడ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, యాదగిరి గౌడ్, దొడ్ల రామకృష్ణ గౌడ్, గడ్డం రవి యాదవ్ ఉన్నారు.

శేరిలింగంపల్లి అండర్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడండి

మియాపూర్, ఫిబ్రవరి 22: వేసవి నేపథ్యంలో తాగునీటి నిర్వహణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. నీటి సరఫరాను సక్రమంగా జరిగేలా రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలని, ఎటువంటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా, యూజీడీ పనులపై జలమండలి అధికారులు, కార్పొరేటర్లు హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా పర్యవేక్షణ చేపట్టాలని, తక్షణమే మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పైప్‌లైన్ల విస్తరణను చేయాలన్నారు. డివిజన్‌లలో అవసరమైన తాగునీటి పైప్‌లైన్ యూజీడీ లైన్ల నిమిత్తం ప్రతిపాదలను తీసుకున్నట్లు, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తాగునీటి కాలుష్యాన్ని నివారించాలని, పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన ముగించాలన్నారు.కార్యక్రమంలో జీఎం రాజశేఖర్, డీజీఎంలు నాగప్రియ, శరత్‌రెడ్డి, మేనేజర్లు సుబ్రమణ్యం, యాదయ్య, నరేందర్‌రెడ్డి, విక్రమ్, పూర్ణేశ్వరి, సునీత, నేతలు పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వరల్డ్ యూత్ ఫెస్టివల్-2024కు వెన్నెల ఫౌండేషన్ కిశోర్ ఎంపిక

కిశోర్

దుండిగల్, ఫిబ్రవరి 22 : వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బజరంగ్ కిశోర్ ఈ ఏడాది రష్యాలో మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు జరుగనున్న యూత్ ఫెస్టివల్-2024కు ఎంపికయ్యాడు. 2017లో జరిగిన యూత్ ఫెస్టివల్‌లోనూ కిశోర్ పాల్గొన్నాడు. వరుసగా రెండోసారి ఆయన ఈ ఫెస్టివల్‌కు ఎంపికకావడం గమనార్హం. ప్రతి నాలుగు లేదా ఐదేండ్లకు ఒకసారి జరిగే ఈ ఫెస్టివల్ వాస్తవానికి 2021లో జరగాల్సి ఉన్నది. కానీ కొవిడ్-19 కారణంగా వాయిదా పడటంతో ఈ ఏడాది నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రాన్ని కిశోర్‌కు నిర్వాహకులు మెయిల్ ద్వారా పంపించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 180 దేశాల నుంచి 20వేల మంది యువత ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. రెండవ సారి అంతర్జాతీయ యువజన ఉత్సవాలకు ఎంపికైన కిశోర్‌ను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు గురువారం అభినందించారు.

సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్‌లో పలు సమస్యల పరిష్కారానికి కావాల్సిన నిధులను కేటాయించాలని కోరుతూ గురువారం స్థానిక కార్పొరేటర్ రషీదారఫీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రషీదరఫీ మాట్లాడుతూ.. చింతల్ డివిజన్ పరిధిలో మిగిలిన సీసీ రోడ్లు, శ్మశానవాటికల అభివృద్ధి, ఎస్‌డబ్ల్యూడీ బాక్స్ డ్రైన్ నిర్మాణాలను చేపట్టడంతోపాటు ఇతర మౌలిక వసతుల సదుపాయాల కోసం కావాల్సిన నిధులను కేటాయించాలని కోరుతూ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు.

– కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22

బహిరంగ ప్రదేశాల్లో చెత్త కుప్పలు ఉండొద్దు

పారిశుధ్య సిబ్బంది సమావేశంలో డీసీ వంశీకృష్ణ

మియాపూర్, ఫిబ్రవరి 22 : పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చేలా సిబ్బంది కృషి చేయాలని చందానగర్ డీసీ వంశీకృష్ణ అన్నారు. వీధుల్లో ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకుండా చూడాలన్నారు. సర్కిల్ పరిధిలోని పారిశుధ్య పరిస్థితిపై ఎస్ఎఫ్ఏలు, ఎస్ఆర్‌పీలతో గురువారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికే సర్కిల్ పరిధిలో 90కిపైగా చెత్త వేసే ప్రాంతాల నుంచి 59కి నివారించగలిగామన్నారు. దశలవారీగా వాటిని పూర్తిస్థాయిలో ఎత్తివేయాలన్నారు. చెత్తను వేసే ప్రాంతాలను గుర్తించి స్థానికులకు అవగాహన కల్పించాలని డీసీ వంశీకృష్ణ తెలిపారు. స్వచ్ఛ ఆటోలు ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించాలని, వాటి పనితీరుపై తగు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పారిశుధ్య విధుల్లో నిర్లక్ష్యం వద్దని, సిబ్బంది ప్రతిరోజు సకాలంలో విధులకు హాజరుకావాలని, వారి హాజరు విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడ్డా కఠిన చర్యలు తప్పవని డీసీ హెచ్చరించారు. ఈ సమావేశంలో డాక్టర్ కార్తిక్, శ్రీనివాస్,ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

కిందికుంట సుందరీకరణ

మియాపూర్, ఫిబ్రవరి 22 : కిందికుంట చెరువు స్థలం కబ్జాకు గురికాకుండా పరిరక్షణ చర్యలు చేపట్టినట్లు హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. పరిరక్షణతో పాటు పూర్తి స్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కింది కుంట చెరువు సుందరీకరణ పనులను ఏఈ విశ్వం, రతన్, గుత్తేదారు నాగిరెడ్డిలతో కలిసి కార్పొరేటర్ గురువారం పరిశీలించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువు చుట్టూ రక్షణ కంచె ఏర్పాటుతో పాటు వాకింగ్ ట్రాక్ నిర్మాణం, మురుగు నీరు చేరకుండా డైవర్షన్ ఛానళ్ల నిర్మాణం, పచ్చదనం పెంపు వంటి సుందరీకరణ పనులను చేపడుతున్నట్లు, నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలన్నారు. కింది కుంట పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన చెరువు పరిసరాలను అందిస్తామని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు.

నిర్మాణ వ్యర్థాలు అడ్డగోలుగా వేస్తే చర్యలు : జడ్సీ

మియాపూర్ , ఫిబ్రవరి 22: చందానగర్ సర్కిల్ పరిధిలో జడ్సీ స్నేహ శబరీష్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు డివిజన్‌లలో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. హైటెక్ సిటీ వంతెన కింద నిర్మాణ వ్యర్థాల వేసే ప్రాంతాన్ని తనఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ..నిర్మాణ వ్యర్థాలను నిర్ధారిత ప్రాంతంలో మాత్రమే వేయాలని, నిబంధనలను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్మాణ వ్యర్థాల నిర్వహణపై పకడ్బందీ పర్యవేక్షణతో నిత్యం 150కి పైగా వ్యర్థాల డంపింగ్ వాహనాలు హైటెక్ సిటీ వంతెన వద్దకు వస్తున్నాయని జడ్సీ పేర్కొన్నారు. ఇక్కడి నుంచి రాంకీ ప్రత్యేక వాహనాల్లో యార్డుకు సకాలంలో తరలించాలని జడ్సీ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీ వంశీకృష్ణ, డాక్టర్ కార్తిక్ పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లక్ష్మీబాయి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గురువారం షిర్డీ సాయినాథుడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, తూముకుంట మున్సిపల్ చైర్మన్, రాజేశ్వర్‌రావు, నాయినేని తులసీరావు దంపతులు పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 22

వాసవీ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

బాలాజీనగర్ కాలనీలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ వేడుకల్లో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, గొట్టిముక్కల భాస్కర్‌రావు, గూడెపు నాగరాజు, సాధు ప్రతాప్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మధుసూదన్ గుప్తా, సంతోష్‌కుమార్, భాస్కర్, ప్రభాకర్, సతీశ్, జగదీశ్, రాజు, సునీల్, రాజశేఖర్ తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 22

వేడుకగా మాణికేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ



మాణికేశ్వరి ఆలయంలో నిర్వాహకులు, నేతలు

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 22 : శాంతి భావనతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆధ్యాత్మిక వేత్తలు ఆకాంక్షించారు. జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఆలయం సమీపంలోని మాతామాణికేశ్వరి మఠంలో గురువారం మాణికేశ్వరి, శివ, అన్నపూర్ణ విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. ఈ సందర్భంగా హోమం, విశేష పూజలు జరిగాయి. అతిథులుగా హాజరైన కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం, ఆధ్యాత్మిక ప్రసంగం జరిపారు. కార్యక్రమంలో పీఠాధిపతులు, గురువులు, సభ్యులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, ఫిబ్రవరి 22 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా నియోజకవర్గం పరిధిలోని తమ ఇండ్లల్లో జరిగే శుభకార్యాలకు హాజరుకావాలని పలువురు నేతలు, ప్రజలు ఎమ్మెల్సీకి శుభలేఖలు అందించారు.

చిన్నదామెర చెరువు ఆక్రమణలు తొలగింపు

దుండిగల్, ఫిబ్రవరి 22 : గండిమైసమ్మ-దుండిగల్ దుండిగల్ మండలం, దుండిగల్ విలేజ్‌లోని చిన్నదామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో వెలసిన అక్రమ నిర్మాణాలను గురువారం అధికారులు తొలగించారు. ఆక్రమణల తొలగింపులో మండల తాసీల్దార్ మతిన్, దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణరావుతో పాటు పోలీసులు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. కాగా, నిర్మాణాల తొలగింపులో పలు షెడ్లను అధికారులు తొలగించగా.. మరి కొన్నింటిని నిర్మాణదారులే స్వచ్ఛందంగా తొలగించుకున్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

అల్లాపూర్, ఫిబ్రవరి 22 : డివిజన్‌లో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను దశలవారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ పండాల సతీశ్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధి పైపులైన్ రోడ్డులో జరుగుతున్న అండర్ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డ్రైనేజీ పనుల పూర్తయితే పైపులైన్ రోడ్డుతోపాటు గిరిజన బస్తీ, నేతాజీనగర్, సర్దార్‌పటేల్‌నగర్, జవహర్‌నగర్ తదితర ప్రాంతాల ప్రజలకు సమస్య పరిష్కారమవుతుందన్నారు. కార్యక్రమంలో కర్ణాకర్, కృష్ణచారి, భూమారావు, వీరేశం గుప్త తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వెనుకే ఆక్రమణ

- తనకు తెలియదంటున్న తహసీల్దార్
- చోద్యంచూస్తున్న అధికారులు- దర్జాగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న భవనం

ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు చదును చేసిన దృశ్యం

దుండిగల్, ఫిబ్రవరి 22 : తాసీల్దార్ కార్యాలయం వెనుకే ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. కూత వేటు దూరంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా.. అధికారులు మాత్రం తమకేమీ తెలియదని, పరిశీలించి చర్యలు తీసుకుంటామని రొటీన్ డైలాగ్‌లే వల్లిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తున్నది. ఫలితంగా అధికారుల కండ్ల ముందే ప్రభుత్వ స్థలాలు కనుమరుగు అవుతుండగా, మరి కొందరు ప్రభుత్వ భూములకు బైనంబర్లు సృష్టించి ప్రైవేట్ భూములుగా చూపుతూ కబ్జాలకు పాల్పడుతున్నప్పటికీ చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండిమైసమ్మ-దుండిగల్ మండల కార్యాలయం మండల పరిధిలోని డీ.పోచంపల్లి ఉన్నది. దానిని ఆనుకుని ఎకరాల కొద్దీ ప్రభుత్వ భూములు ఉన్నాయి. తాసీర్దార్ కార్యాలయం ప్రహరిని ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 156, ప్రభుత్వ భూమిపై కన్నేసిన ఓ అధికార పార్టీ నేత సదరు స్థలాన్ని కబలించేందుకు గత కొన్ని ఏండ్లుగా ప్రయత్నిస్తున్నాడు. గతంలోనూ నిర్మాణాలు చేపట్టగా.. రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తాజాగా రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో సదరు అధికార పార్టీ నేత పంజా విసురుతున్నాడు. ఇప్పటికే సదరు ప్రభుత్వ స్థలంలో ఓ నిర్మాణాన్ని పూర్తి చేసిన నేత తాజా మరో నిర్మాణం చేపట్టాడు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక మండల తాసీల్దార్ అయితే మరీ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం గమనార్హం.

పరిశీలిస్తాం..: తహసీల్దార్ మతిన్

ఇదే విషయమై గండిమైసమ్మ-దుండిగల్ మండల తాసీల్దార్ మతిన్‌ను వివరణ కోరగా.. ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయాన్ని పరిశీలిస్తామని సమాధాన మిచ్చారు. ఇక మరో అధికారి అయితే ఇది తన పరిధిలోకి రాదని, సంబంధిత అధికారి ప్రస్తుతం సెలవులో ఉన్నారని, వచ్చాక తెలుసుకోండని సెలవిచ్చారు.

కార్మికులకు అండగా ఉంటా

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 22 : పారిశ్రామికవాడలో పనిచేసే కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కార్మికుల హక్కుల కోసం పోరాడుతానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. బాలానగర్ పారిశ్రామిక వాడలోని ఓ కంపెనీలో స్వప్న అనే కార్మికురాలు 16ఏండ్లుగా పనిచేసి మానేసింది. ఆమెకు రావాల్సిన గ్రాడ్యుటీ డబ్బులు ఇవ్వడానికి యాజమాన్యం నిరాకరించగా.. బాధితురాలు కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించింది. వెంటనే కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఆమెకు రావాల్సిన రూ.50వేలు గ్రాడ్యుటీ డబ్బులను ఇప్పించాడు. కార్యక్రమంలో శ్రీనివాసచారి, మనోజ్‌కుమార్, అనిల్‌కుమార్, సుదర్శన్, జగన్ తదితరులున్నారు.

తారకరత్నకు నివాళి

కేపీహెచ్‌బీ కాలనీ జేఎన్‌టీయూహెచ్ చౌరస్తాలో నందమూరి బాలయ్య యువసేన ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరత్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆటో డ్రైవర్లు, పాదచారులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అట్లూరి దీపక్, పవన్, రామకృష్ణ, ఆనంద్, కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 22

ఇంట్లో గొడవపడి తిరిగిరాలేదు..

మాదాపూర్, ఫిబ్రవరి 22: కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతడి కుమారుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన గురువారం చందానగర్ పోలీస్‌స్టేషన్ పరధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ శివాజీనగర్‌లోని హనుమాన్ టెంపుల్ వద్ద నివాసం ఉంటున్న ప్రేమ్‌నాథ్ చారి(61) కుటుంబసభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 20వ తేదీన ఉదయం 11గంటలకు భార్యాభర్త మధ్య గొడవ జరిగింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రేమ్‌నాథ్ ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయాడు. దీంతో అతడి కుమారుడు బోగారం రాజశేఖర్ తండ్రికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. చుట్టు పక్కల ఎంత వెతికినా ఫలితం దక్కలేదు. చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

మద్యం సేవించి భార్యాభర్తలు ఇరువురు గొడవలు పడ్డారు. మనస్థాపం చెంది ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఈ సంఘటన గురువారం చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరికి చెందిన సత్యవతి భర్త విజయ్‌కుమార్(45) బతుకుదెరువు కొరకు చందానగర్‌లోని అపర్ణహిల్ పార్క్ రోడ్డులోని ఓ ఇంట్లో నివాసం ఉంటూ ఇండ్లల్లో వంట పని చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. ఈనెల 8వ తేదీన భర్త విజయ్‌కుమార్ మద్యం సేవించి వచ్చాడు. దీంతో ఆయన భార్య సత్యవతి మద్యం ఎందుకు తాగావని అడుగగా.. ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన విజయ్‌కుమార్ పనికి వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పివెళ్లి ఎంత సేపటికి తిరిగి రాలేదు. దీంతో అతడి భార్య చుట్టు పక్కల తెలిసిన వాళ్ల వద్ద, అతను పని చేస్తున్న దగ్గర ఆచూకీ కొరకు వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో ఆమె చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఇరువురి మధ్య గొడవలు జరిగినప్పుడల్లా ఇంట్లో నుంచి వారం పదిరోజులు చెప్పకుండా వెళ్లేవాడని.. మళ్లీ తిరిగి అతడే వచ్చేవాడని చెప్పింది.

రుక్మిణి ఎస్టేట్‌లో కుంచించుకుపోతున్న నాలా!

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి రుక్మిణి ఎస్టేట్‌లో నాలా రోజురోజుకు కుంచించుకుపోతున్నది. నాలాకు ఆనుకొని ఉన్న కొంతమంది నిర్వాహకుల వ్యాపార షెడ్లు, ఇతర సముదాయాలకు అనుకూలంగా ఉండేందుకు నాలాలో రాత్రుళ్లు మట్టిపోసి నాలాను మరింత దగ్గరకు తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో వెంకన్నహిల్స్ నుంచి రుక్మిణి ఎస్టేట్‌కు వచ్చే మార్గంలో నాలా కల్వర్టును ఇటీవల పూర్తి చేశారు. అయితే దిగువన నాలాకు ఇరువైపులా ఉండాల్సిన రక్షణ గోడలను నిర్మించకపోవడంతో నాలాకు ఆనుకొని ఉన్న స్థలాల యజమానులు రాత్రుళ్లు మట్టి పోసి మరింత కుదించే ప్రయత్నాలు చేస్తున్నారు. వాస్తవానికి 60 ఫీట్ల వెడల్పుతో ఉండాల్సిన నాలా ఇప్పుడు 30 ఫీట్ల వరకు మాత్రమే ఉన్నది. ఇది ఇలాగే జరిగితే రాబోయే రోజుల్లో భారీ వర్షాలు పడితే కాలనీల్లో తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలా బఫర్ జోన్ స్థలాలను, నాలాలు మాయం కాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. దీనిపై కుత్బుల్లాపూర్ మున్సిపల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా.. నాలాల స్థలాలను ఆక్రమణకు గురి చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, ఈ విషయంపై విచారణ జరిపి పోసిన మట్టిని తొలగించడంతోపాటు నిర్వాహకులను గుర్తించాలని టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సాయిబాబాను ఆదేశించినట్లు తెలిపారు.

SOUTH INDIAN Bank

గండిమైసమ్మ శాఖ, 3-93/4/D, గండిమైసమ్మ X రోడ్, కుత్బుల్లాపూర్ మండలం, హైదరాబాద్ - 500043

బ్యాంక్‌కు తనఖాపెట్టిన బంగారం వేలం

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి వారు వినియోగించుకున్న బంగారం రుణంలోని బకాయిలను చెల్లించవల్సిందిగా రుణగ్రహీతను కోరుతూ అమ్మకం నోటీసు(లు) జారీ చేసారు. మొత్తం తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైనందున, దిగువ సంతకందారు ఖచ్చితంగా **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా & అక్కడ ఏమున్నదో అదే & ఎటువంటి ఆవలంబన లేని ప్రాతిపదికన** బంగారం ఆభరణాల వేలం నిర్వహిస్తారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. రుణగ్రహీత ఖాతా నంబర్ కొరకు **28.02.2024న మ. 12.00 గం. నుండి మ. 3.00 గం. వరకు** శాఖ ఆవరణలో వేలం నిర్వహించబడుతుంది.

బంగారు రుణం నం.	పేరు	స్థూల బరువు
0598653000064900	ఖుర్షీద్ అలీ షాహా	72.6

మరింత సమాచారం కొరకు శాఖ స్టాఫ్‌ను సంప్రదించండి:9000774470

సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

సెయింట్‌మార్టిన్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఎంఓయూను కుదుర్చుకున్న సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ జి.చంద్రశేఖర్, గ్రూప్ డైరెక్టర్ డా.సంతోష్‌కుమార్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 : దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నూతన విద్యా విధానాలను అమలు చేసేందుకు పలు పేరుగాంచిన యూనివర్సిటీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నట్లు కళాశాల గ్రూప్ డైరెక్టర్ ప్రొ.సంతోష్‌కుమార్‌పాత్ర తెలిపారు. మొదటగా ఆస్ట్రేలియా మెల్‌బర్న్‌లోని స్వీన్‌బర్న్ యూనివర్సిటీతో ఎంఓయూ కుదుర్చుకోగా, మరోసారి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో ఎంఓయూను కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు టెక్నికల్ రంగంలో రాణించేంద